@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || బుధవారం 12, మార్చి 2025 || పేజీలు: 04

"నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రకటించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మై నారిటీ నిరుద్యోగ యువత కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 5లక్షల మంది యు వతకు ఈ పథకం కింద స్వయం ఉపాధి అవకా శాలను కల్పిస్తామని వెల్లడించారు. ఇప్పటికే టీజీపీఎస్సీ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పి స్తున్నామని, ఇంకా మిగిలిపోయిన వారికి స్వయం ఉపాధి పథకాలను అందించాలని నిర్ణయించామని చెప్పారు.

– భట్టి విక్రమార్క, ఉప ముఖ్య మంత్రి



## నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం

### ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థిక సాయం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 5 లక్షల మందికి వర్తింపు
- కొత్త పథకాన్ని ప్రకటించిన ప్రభుత్వం
- రూ.6000 కోట్ల కేటాయింపు
- 15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- జూన్ 2న మంజూరు పత్రాల అందజేత
- డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి..
- గత సర్కారు యువతను విస్మరించిందని విమర్శ
- చాకలి ఐలమ్మ వర్సిటీకి రూ.540 కోట్లు కేటాయింపు

హైదరాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 11: నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రకటించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మై నారిటీ నిరుద్యోగ యువత కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 5లక్షల మంది యు వతకు ఈ పథకం కింద స్వయం ఉపాధి అవకా శాలను కల్పిస్తామని వెల్లడించారు. చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టి మాట్లాడు తూ.. గత బీఆర్ఎస్ సర్కారు నిరుద్యోగ యువతను పూర్తిగా విస్మరించిందన్నారు. కార్పొరేషన్లకు నిధులి వ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కాంగ్రె స్ ప్రభుత్వం రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలను అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణ యం తీసుకున్నారన్నారు. ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖలు సీఎం వద్ద, బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ వద్ద ఉన్నాయని తెలిపారు. యు వతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో వారు కార్యాచరణ ప్రణాళికను రూపొందించార న్నారు. ఇప్పటికే టీజీపీఎస్సీ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పి స్తున్నామని, ఇంకా మిగిలిపోయిన వారికి స్వయం ఉపాధి పథకాలను అందించాలని నిర్ణయించామని చెప్పారు. అందులో భాగంగానే రాజీవ్ యువ వికా సం పథకాన్ని (మిగతా 2లో..)



## నేనొస్తున్నా..

- సమస్యలపై అసెంబ్లీలో పోరాడుదాం
- ప్రభుత్వ తీరును సహేతుకంగా ఎండగడదాం
- కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తూ హామీలు నెరవేర్చడం లేదు
- అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి
- బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు
- కాళేశ్వరం, విద్యుత్, బీసీ రిజర్వేషన్లు బీఆర్ఎస్ వ్యూహంతో ప్రభుత్వానికి టెన్షన్!
- కేసీఆర్ పొలిటికల్ స్ట్రాటజీ అసెంబ్లీలో కాంగ్రెస్‌కు షాక్ ఇవ్వనున్న బీఆర్ఎస్

హైదరాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 11: నేటి నుంచి ప్రారంభమయ్యే తెలంగాణ బడ్జె ట్ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ శాసనసభా పక్షం కీలక వ్యూహ రచనలో మునిగిపోయింది. బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినే త, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్పష్టమైన ది శానిర్దేశం ఇచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలు బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై చర్చించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను (మిగతా 2లో..)

## మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ

- అత్యున్నత పురస్కారంతో సత్కారం



వివరాలు 02లో..



## నేటినుంచి అసెంబ్లీ

- 11 గంటలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం
- కేసీఆర్ అసెంబ్లీకి హాజరు
- రైతులు, నిరుద్యోగుల సమస్యలపై చర్చ
- అసెంబ్లీ దగ్గర మూడంచెల భద్రత ఏర్పాటు
- నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదన్న పోలీసులు

వివరాలు 02లో..

## వెనుకబడిన వర్గాలకు గుర్తింపు ఇవ్వాలి





## ప్రయాణికుల రైలు హైజాక్

- బలూచీ తీవ్రవాదుల దుశ్చర్య
- సైనిక చర్యకు దిగితే ప్రయాణికులను లేపేస్తామని హెచ్చరిక

వివరాలు 02లో..

## రెండు నెలల్లో ట్రిపుల్‌ఆర్‌కు అన్ని అనుమతులు

- హైదరాబాద్-విజయవాడ ఆరు లైన్ల రహదారి
- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ త్వరలో కేంద్ర మంత్రులతో మంత్రి కోమటి రెడ్డి భేటీ



న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 11: రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమా వేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి – భువనగిరి – చౌటుప్పల్ వరకు ఆర్‌ఆర్‌ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్త యింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ – విజయ వాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి (మిగతా 2లో..)

## గద్దర్ అవార్డులపై ప్రభుత్వం కీలక ప్రకటన

- 13 నుంచి దరఖాస్తుల స్వీకరిస్తామని వెల్లడి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 11: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక 'గద్దర్ అవా ర్డ్స్'ను ఈ ఏడాది ఉగాది నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఎంట్రీలను ఆహ్వానించింది. అయితే అనుకోని కారణాల వలన ఈ వేడుక ఉగాది నుంచి ఏప్రిల్ మొదటివారంలో నిర్వహించబోతున్న ట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ తాజాగా స్పష్టత ఇచ్చింది. తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం (2014) నుంచి 2013 వరకు ఒక్కో సినిమాకు ఉత్తమ చలన చిత్రం అవార్డును ఇవ్వబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ అవార్డుల విధివిధానాలను ఇటీవల ఖరారు చేసిన ప్రభుత్వం, మార్చి 13 నుంచి (మిగతా 2లో..)

# నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం

(మొదటి పేజీ తరువాయి..)

అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకం కిందో ఒక్కో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగికి రూ.3 లక్షల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తామన్నారు. రాష్ట్రంలోని 5 లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఈ సాయం అందిస్తామని చెప్పారు. ఇందుకోసం రూ.6000 కోట్లను కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఒక్కొక్కరికి అందించే ఆర్థిక సహాయంలో బ్యాంకు లింకేజీ ఉంటుందన్నారు. రూ.3 లక్షలు పూర్తిగా సబ్సిడీనా? బ్యాంకు రుణమా? ఎంత శాతం సబ్సిడీ? అనే వివరాలను త్వరలో వెల్లడిస్తామని భట్టి చెప్పారు. విధివిధానాలు, లబ్ధిదారుల అర్హతలు వంటి వివరాలను కూడా ప్రకటిస్తామన్నారు. లబ్ధిదారుల వయసు 55 ఏళ్లకు మించి ఉండరాదని తెలిపారు. పథకానికి సంబంధించి ఈ నెల 15న నోటిఫికేషన్ జారీ చేస్తామని, ఏప్రిల్ 5 వరకు నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపికైన వారికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న స్వయం ఉపాధి పథకాల మంజూరు పత్రాలను అందజేస్తామని తెలిపారు. మూసీ సుందరీకరణ అనంతరం చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి ప్రత్యేక ద్వారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పథకానికి సంబంధించిన పూర్తి వివరాలను రేపు మరో మీడియా సమావేశంలో ప్రకటించనున్నట్లు వెల్లడించారు.

# మారిషస్ పర్యటనలో ప్రధాని

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 11:

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్'ను మోదీకి ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గులాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ప్రస్తుతం మారిషస్ పర్యటనలో ఉన్న మోదీ.. ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, ఆయన సతీమణి వీణా రామ్‌గులాంలకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కి వచ్చాను. అప్పటికీ హోలీకి పది రోజులే ఉంది. ఈ సారి హోలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

# నేటినుంచి అసెంబ్లీ

హైదరాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 11:

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు గవర్నర్ జీష్ణు దేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం సమావేశాల ఎజెండా ఖరారు చేసేందుకు బీఏసీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్ని రోజుల పాటు సాగుతుందో, చర్చించనున్న అంశాలేమిటో నిర్ణయించనున్నారు. అధికార పార్టీ వర్గాల ప్రకారం, బడ్జెట్ సమావేశాలు ఈనెలాఖరు వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈనెల 13న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టి, 14న దానిపై చర్చించి ఆమోదించనున్నారు. 17, 18 తేదీల్లో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ తీర్మానం చేసే అవకాశం ఉంది. 19న రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఈ సమావేశాల్లో ప్రధానంగా బడ్జెట్, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కీలక అంశాలుగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. రైతుల సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అంశాలు కూడా చర్చకు రానున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరుకానున్నారు. తాను సమావేశాలకు వస్తానని ఆయన స్వయంగా ప్రకటించడంతో ఈ సమావేశాలు మరింత ఆసక్తికరంగా మారనున్నాయి. స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంతరాలు కలగకుండా సమావేశాలు నిర్వహించేందుకు భద్రతను కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు.

# వెనుకబడిన వర్గాలకు గుర్తింపు ఇవ్వాలి

- సంచార జాతులకు డీఎన్టీ సర్టిఫికెట్లు అందించాలి
- వివక్ష తగదు గుర్తింపు ఇవ్వండి
- ప్రభుత్వ నిర్లక్ష్యం బాధితుల జీవితాలపై ప్రభావం
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 11:

తెలంగాణలో సంచార జాతుల అభివృద్ధి కోసం డీనోటిఫైడ్ జాతుల (డీఎన్టీ) సర్టిఫికెట్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ జాతులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున, ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె సూచించారు. తెలంగాణ సంచార జాతుల సంఘం నాయకులు కోల శ్రీనివాస్, యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ ఆధ్వర్యంలో పలువురు నేతలు మంగళవారం ఎమ్మెల్సీ కవితను కలిసి తమ సమస్యలను తెలియజేశారు. డీఎన్టీ సర్టిఫికెట్ల లేమితో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తమకు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో సంచార జాతుల కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు గుర్తుచేశారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వర్గాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. డీఎన్టీ గుర్తింపు లేకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీడ్ పథకంలాంటి ప్రయోజనాలు అందకుండానే పోతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కావున, రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన డీఎన్టీ సర్టిఫికెట్లు మంజూరు చేసే విధానాన్ని అమల్లోకి తేవాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎత్తరి మారయ్య, ఆలకుంట్ల హరి, ఆర్వి మహేందర్, రాజమళ్ళ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖుల భేటీ

- సీఎం రేవంత్‌తో దిల్ రాజు, మంచు కుటుంబ సభ్యుల చర్చలు
- తెలంగాణలో సినీ రంగ వికాసం

హైదరాబాధ్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 11:

ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో సినీ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రముఖ నటుడు మంచు మోహన్ బాబు, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు ముఖ్యమంత్రిని కలసి పలు సినీ రంగ అంశాలపై చర్చించారు. ఇందులో భాగంగా, సినిమా పరిశ్రమకు అవసరమైన ప్రోత్సాహకాలు, ప్రభుత్వ సహకారం, చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రితో వారు చర్చించారు. అలాగే, తెలంగాణలో సినిమా చిత్రీకరణలకు మరింత అనుకూలమైన వాతావరణం నెలకొనేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. అదే విధంగా, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు కూడా సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఇటీవల ప్రభుత్వం ఆమోదించిన 'గద్దర్ తెలంగాణ చలనచిత్ర పురస్కారాల' విధివిధానాల నేపథ్యంలో, సినీ పరిశ్రమకు సంబంధించి కీలక చర్చలు జరిపారు. ఈ భేటీలో తెలంగాణలో సినీ పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రోత్సాహకాలు, సినిమాకు అనుకూలమైన విధానాలు, తెలంగాణలో సినీ నిర్మాణాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై ముఖ్యంగా చర్చ జరిగింది. ఈ సమావేశాలు తెలంగాణ సినీ పరిశ్రమ అభివృద్ధికి మరింత దోహదపడేలా మారనున్నాయని సినీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.



# నేనొస్తున్నా..

(మొదటి పేజీ తరువాయి..)

కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ తీవ్రంగా ప్రశ్నించనుంది. ప్రత్యేకంగా బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై చర్చల్లో ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వకపోతే, సభను కదిలించేలా గట్టి పోరాటం చేయాలని నిర్ణయించారు. దాదాపు ఏడాది తర్వాత అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాబోతున్న కేసీఆర్, గత కొంతకాలంగా అధికారపక్షం తమపై చేస్తున్న విమర్శలకు సమాధానం ఇవ్వడంతో పాటు, ప్రభుత్వం చేపడుతున్న చర్యలను పక్కదోవ పట్టించకుండా ప్రజా ప్రయోజనాల కోసం గళమెత్తాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బీఆర్ఎస్ నేతలు ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ సమస్యలు, నీటి పారుదల ప్రాజెక్టులపై అధికార



పక్షాన్ని నిలదీయాలని ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించిన నేపథ్యంలో, బీఆర్ఎస్ ఈ అంశాన్ని సభలో పెద్ద ఎత్తున లేవనెత్తనుంది. అలాగే, ఏపీతో సాగుతున్న జలవివాదం, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టుల అంశాలను కూడా సభలో చర్చకు తీసుకురావాలని నిర్ణయించింది. విద్యుత్ సమస్యలు, ఎండిపోయిన పంటలు, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటన, రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వివిధ సమస్యలపై వాయిదా తీర్మానాలు పెట్టి చర్చను బలపర్చాలని బీఆర్ఎస్ నేతలు ప్రణాళికలు రూపొందించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. గత సమావేశాలతో పోల్చితే ఈసారి భద్రత మరింత కఠినతరం చేశారు. భవన్‌కు వచ్చే వారిని మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేయడంతో పాటు, అనుమతి ఉన్నవారినే లోనికి అనుమతించారు. ముఖ్యంగా, సమావేశాన్ని కవర్ చేయడానికి వచ్చిన మీడియా ప్రతినిధులను చాలా సేపు గేట్ బయటే ఆపివేయడం గమనార్హం. మీడియా ప్రతినిధులు భవన్‌లోకి ప్రవేశించేందుకు అనుమతి కోసం ఎదురు చూడాల్సి రావడం తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. బీఆర్ఎస్ వ్యూహంలో అసెంబ్లీలో చర్చను మరింత ఉద్రిక్తం చేయడం స్పష్టంగా కనిపిస్తోంది. గత కొంతకాలంగా అధికార పక్షం తమపై చేస్తున్న విమర్శలకు గట్టి సమాధానం ఇవ్వడంతో పాటు, ప్రజా సమస్యలను కేంద్రీకరిస్తూ ప్రభుత్వాన్ని ఒత్తిడికి గురిచేయాలని నిర్ణయించారు. నేటి నుంచి మొదలవుతున్న బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ సభ్యుల గళమెత్తడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సమావేశాలు బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య తీవ్ర రాజకీయ పోరుకు వేదిక కానున్నట్లు స్పష్టమవుతోంది.

## గద్దర్ అవార్డులపై ప్రభుత్వం కీలక ప్రకటన

(మొదటి పేజీ తరువాయి..)

దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. వేడుకలలో సినిమా నటులతో పాటు దర్శకులు, సాంకేతిక నిపుణులతో పాటు ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక విద్యా, సామాజిక ఔచిత్యం, జాతీయ సమైక్యతను ప్రోత్సహించే చిత్రాలు, బాలల సినిమాలు, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర ఆధారిత చిత్రాల విభాగాల్లో ప్రభుత్వం పురస్కారాలు ఇవ్వనుంది. ఇవే కాకుండా తొలి ఫీచర్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్ వంటి విభాగాల్లోనూ ఈ అవార్డులను ప్రదానం చేయాలని భావిస్తోంది. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణలు రాసిన వారికి, నటీనటులు, సాంకేతిక నిపుణులకు కూడా ఈ గౌరవాన్ని అందించనున్నారు. అలాగే తెలంగాణ సినిమా రంగంలో అసాధారణ సేవలు అందించిన పైడి జయరాజ్, కాంతారావు పేర్లతో కూడా ప్రత్యేక పురస్కారాలను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది.తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వం లోని తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# రెండు నెలల్లో ట్రిపుల్‌ఆర్‌కు అన్ని అనుమతులు

(మొదటి పేజీ తరువాయి..)

చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. 62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు' అని ఖకోమటిరెడ్డి తెలిపారు.





# ప్రయాణికుల రైలు హైజాక్

లాహోర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 11:


పాకిస్థాన్‌లో రైలు హైజాక్‌కు గురైన ఘటన కలకలం సృష్టిస్తోంది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాదులు ప్రయాణికుల రైలుపై దాడి చేశారు. వందల మందికి పైగా ప్రయాణికులను బందీలుగా తీసుకున్నామని ప్రకటించుకున్నారు. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై వేర్పాటువాదులు భారీస్థాయిలో కాల్పులు జరిపారని బలోచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రింద్ వెల్లడించారు. ఈ ఘటన గురించి తెలియగానే అత్యవసర చర్యలు తీసుకోవాలని స్థానిక యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. వేర్పాటువాద మిలిటెంట్ గ్రూప్ బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఈ దాడికి బాధ్యత ప్రకటించుకుంది. తాము బందీలుగా తీసుకున్నవారిలో భద్రతాసిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది. పక్కా ప్లానింగ్‌తో ఆ గ్రూప్ రైల్వేట్రాక్‌ను పేల్చివేయడంతో జాఫర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. దాంతో మిలిటెంట్లు వెంటనే రైలును తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ప్రయాణికులందరినీ బంధించారు. ఈ దాడిలో ఆరుగురు మిలిటరీ సిబ్బంది మృతి చెందినట్లు బీఎల్ఏ వెల్లడించింది. తమపై ఏదైనా మిలిటరీ ఆపరేషన్‌కు ప్రయత్నిస్తే.. ప్రయాణికులందరినీ చంపేస్తామని బెదిరించింది. ఈ ఘటనలో రైలు డ్రైవర్ గాయపడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఘటనాస్థలానికి సహాయక, భద్రతా సిబ్బంది చేరుకున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. బందీలను విడిపించేందుకు పాక్ భద్రతాబలగాలు యత్నిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. బలోచిస్థాన్ వేర్పాటువాదులు పాక్‌లో వరుసగా దాడులకు పాల్పడుతున్నారు. పోలీస్ స్టేషన్లు, రైల్వేలైన్లు, వాహనాలపై దాడులు చేస్తున్నారు. సాయుధులు ప్రధాన హైవేను స్తంభింపజేసి బస్సులో నుంచి ప్రయాణికులను కిందకు దించి వారి గుర్తింపు కార్డులను చూసి మరీ కాల్చిచంపిన ఘటనలు చోటుచేసుకున్నాయి. బలోచ్ ప్రజల స్వయంనిర్ణయాధికారం, పాకిస్థాన్ నుంచి ప్రత్యేక ప్రాంత ఆవిర్భావాన్ని కోరుతూ బీఎల్ఏ 2000 సంవత్సరం ప్రారంభం నుంచి పాక్ సైన్యంపై దాడులకు పాల్పడుతోంది. పాక్‌తో పాటు అమెరికా, యూకే దీన్ని ఉగ్ర సంస్థగా ప్రకటించాయి. బలోచిస్థాన్ ప్రాంతం నైరుతి పాకిస్థాన్, ఆగ్నేయ ఇరాన్, దక్షిణ అఎ÷-గానిస్థాన్‌లలో వ్యాపించి ఉంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా బలోచిస్థాన్ ద్వారా వెళ్తుండటం ఈ దాడులకు ప్రధాన కారణం. ఆర్థిక వృద్ధికి సిపెక్ తోడ్పడుతుందని పాకిస్థాన్ ప్రభుత్వం ఆశిస్తుండగా.. తమ ప్రాంత వనరులను కొల్లగొట్టడానికి ఇదొక ఎత్తుగడ అని, దీనివల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు భావిస్తున్నారు. సిపెక్‌కు సంబంధించిన ప్రాజెక్టులు, సిబ్బందిపై ముఖ్యంగా చైనీయులపై ఇటీవల దాడులు అధికమయ్యాయి. బలోచ్ వేర్పాటువాదాన్ని పాకిస్థాన్ ఉక్కుపాదంతో అణచివేస్తుండటంతో పరిస్థితులు మరింత జటిలంగా మారుతున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ లెక్కల ప్రకారం 2011 నుంచి దాదాపు పదివేల మంది బలోచ్ ప్రజలు అదృశ్యమయ్యారు.

# నిజామాబాద్ మార్కెట్‌కు పోటెత్తిన పసుపు

- గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదని రైతుల ఆందోళన
- 500 తగ్గించి కొనుగోలుకు వ్యాపారుల మెలిక
- చేసేది లేక ఆమోదించిన రైతులు

నిజామాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 11:

నిజామాబాద్‌లోని మార్కెట్ యార్డుకు పసుపు పోటెత్తింది. 50 వేల బస్తాలకు పైగా అమ్మకానికి పసుపు రావడంతో రైతులతో మార్కెట్ యార్డ్ మొత్తం సందడిగా మారింది. కనీస మద్దతు ధరతో కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మార్కెట్ యార్డ్ ముట్టడించి అక్కడి నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీశారు. బస్టాండ్ ఎదుట రెండు గంటల పాటు ధర్నా చేపట్టారు. దీంతో.. నిన్న పసుపు కొనుగోళ్లు నిలిచిపోయాయి. జాయింట్ కలెక్టర్



నేతృత్వంలో వ్యాపారులు రైతులతో జరిపిన చర్చల ముగిశాయి. కటాఫ్‌కు 500 ధర తగ్గిస్తే పసుపు యథావిధిగా కొనుగోలు చేస్తామంటూ వ్యాపారులు తేల్చిచెప్పడంతో చేసేదేమీ లేక రైతులు ఒప్పుకున్నారు. దీంతో.. క్వింటాకు 500 ధర తగ్గిస్తూ, క్వింటాల్ పసుపు 9500 రూపాయలకు కొనుగోలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే మార్కెట్ యార్డుకు పసుపు రైతులు పోటెత్తారు. పసుపు కొనుగోళ్లపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీజన్ ప్రారంభం నుంచి క్వింటాల్‌కు 2 వేలకు పైగా ధర పతనం అయ్యిందని పసుపు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం క్వింటాల్‌కు రూ.18000 వరకు ధర పలుకగా.. ఈసారి రూ. 10వేల లోపు కనీస ధర పలుకుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాణ్యత వంకతో ధరలు తగ్గుతున్నాయని మార్కెట్ చైర్మన్ చెబుతుండటంపై రైతులు తప్పు పట్టారు. వ్యాపారులు, మార్కెట్ కమిటీ అధికారులు కుమ్మక్కయ్యారని రైతు సంఘాల నేతలు మండిపడుతున్నారు. పసుపునకు కనీస మద్దతు ధర చెల్లించాలని, దళారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిజామాబాద్ ప్రధాన బస్టాండ్ వద్ద పసుపు రైతులు మెరుపు ధర్నా చేపట్టారు. వరుసగా రెండోరోజూ మంగళవారం ఆందోళనకు దిగారు. పసుపు బోర్డు వచ్చినా లాభం లేకుండా పోయిందని అన్నారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని, పసుపు బోర్డు పేరుతో దగా చేస్తున్నారని నినాదాలు చేశారు. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేంతవరకు ధర్నాను విరమించబోమని మొండికేశారు.నిజామాబాద్ మార్కెట్ యార్డ్ మొత్తం దళారులు, వ్యాపారుల చేతిలో ఉందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి ధరలు నిర్ణయిస్తున్నారని, మార్కెట్లో వచ్చిన పసుపునకు

నాణ్యత లేదని వంక చూపుతూ రైతును నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డుకు పసుపు తీసుకొచ్చి వారం రోజులు గడుస్తున్నా కూడా పసుపు కొనడం లేదని ఆరోపించారు. దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన రేటుకు పసుపు విక్రయించి కన్నీటితో తిరిగి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులో వందల కుప్పల పసుపు ఉన్నప్పటికీ కేవలం ఒకటి, రెండు కుప్పలను పరిశీలిస్తున్నారని, పూర్తిస్థాయిలో పసుపు పరిశీలించకుండానే నాణ్యత లేదని వంకతో కొనడానికి ఎవరు ముందుకు రావట్లేదని అన్నారు.

నేటి ఫోకస్ న్యూస్

బుధవారం 12, మార్చి 2025

# ఆ సినిమాలో రామ్‌చరణ్‌తో గిన్నెలు తోమించిన సుకుమార్

తండ్రికైన కొడుకుపైన మమకారం ఎక్కువే ఉంటుంది. కొడుకుకి ఏమైందని తెలిస్తే తండ్రి అల్లాడిపోతాడు. రామ్ చరణ్ విషయంలో చిరంజీవి కూడా ఓ సారి చాలా బాధని దిగమింగుకున్నాడట. మగధీర సినిమా సమయంలో చరణ్ కొన్ని ప్రమాదకరమైన స్టంట్స్ చేస్తుంటే చిరంజీవి చూడా ఎంతగానో భయపడ్డారంట. అప్పుడే తన తండ్రి కూడా చిరంజీవి చేసే స్టంట్స్ చూసి ఎంత బాధపడ్డారోనని రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఇదే కాక మెగా వారసుడిగా ఇండస్ట్రీకి వచ్చిన రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్‌గా ఎదిగాడు. ఆయనతో దర్శకుడు సుకుమార్ గిన్నెలు తోమించాడట. రామ్ చరణ్-సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన క్రేజీ ప్రాజెక్ట్ రంగస్థలం. ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఫేస్‌లోనే విభిన్న భావోద్వేగాలను పలికించి వాహ్ అనిపించాడు. అప్పట్లో నాన్ బాహుబలి రికార్డులు బ్రేక్ చేసన ఈ చిత్రం 200 కోట్లకుపైగా వసూళ్లని రాబట్టింది. చెవిటి వ్యక్తిగా రామ్ చరణ్ అద్భుతమైన నటనతో అదరగొట్టాడు. చిత్రంలో రామ్ చరణ్.. గిన్నెలు తోమడం, టాయిలెట్ తీసే సీన్లు ఉన్నాయి. అయితే ఆ సీన్స్ రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోచేత సుకుమార్ చేయించడంతో ఫ్యాన్స్ కాస్త అసంతృప్తి వ్యక్తం చేశారు. అసలు ఆ సీన్స్ ఏదైన జిమ్మిక్కులు చేసి తీద్దామన్నా కూడా రామ్ చరణ్ తానే స్వయంగా చేస్తానని అన్నాడట.



# నందినీరెడ్డితో సమంత

స్టార్ హీరోయిన్ సమంత, లేడీ డైరెక్టర్ నందిని రెడ్డి ది హిట్ కాంబినేషన్. కృష్ణవంశీతో పాటు పలువురి దగ్గర దర్శకత్వ శాఖలో పనిచేసిన నందినీ రెడ్డి ఆ తర్వాత దర్శకురాలిగా మారి పలు విజయవంతమైన చిత్రాలను రూపొందించారు. 'అలా మొదలైంది'తో దర్శకురాలిగా కెరీర్ ప్రారంభించిన నందినీ రెడ్డి స్టార్స్ వెనక పడకుండా, కథకు ప్రాధాన్యమిచ్చి సినిమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. సిద్ధార్థ్, సమంత జంటగా గతంలో 'జబర్ దస్త్' మూవీని తెరకెక్కించారు నందినీరెడ్డి. ఆ సినిమా పెద్దంతగా ఆడలేదు. అయితే ఆ తర్వాత వచ్చిన 'ఓ బేబీ' ఘన విజయం సాధించింది. అంతేకాదు.. నటీమణులు లక్ష్మీ, సమంతలకు, నాగశౌర్య, తేజ సజ్జా, రావు రమేశ్‌లకు మంచి పేరునూ తెచ్చి పెట్టింది. ఇప్పుడు మరోసారి సమంత నాయికగా తానో సినిమా చేయబోతున్నానని నందినీ రెడ్డి తెలిపింది. నాగచైతన్య నుండి విడిపోయిన తర్వాత కొంతకాలం ఆరోగ్యంపై దృష్టి పెట్టిన సమంత నిదానంగా కోలుకుంది. వెబ్ సిరీస్ లతో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంటూనే సొంత నిర్మాణ సంస్థనూ స్థాపించింది. తన సొంతబ్యానర్‌లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను సమంత నిర్మిస్తోంది. ఇవాళ మహిళలకు చిత్రసీమలో తగిన ప్రాధాన్యం లేదనేది వాస్తవం. అలానే వేతనాల విషయంలోనూ ఎంతో వ్యత్యాసం ఉంది. ఇలాంటి వాటికి తావు ఇవ్వకుండా సమంత తన సొంత చిత్రంలో అందరికీ సమానవేతం, గౌరవం అందిస్తోందని నందినీ రెడ్డి తెలిపింది. ఈ సినిమా తర్వాత తాను సమంతతో ఓ సినిమా చేయబోతున్నానని వెల్లడించింది. అయితే అది సమంత ఓన్ బ్యానర్‌లో ఉంటుందా? లేకపోతే... వేరే నిర్మాణ సంస్థ వీరితో మూవీ చేస్తుందా? అనేది తెలియాల్సి ఉంది. విశేషం ఏమంటే.. సమంత, నందినీ రెడ్డి అనుబంధం ఎప్పటి నుండి బలంగా కొనసాగుతోంది.



# నాడు రూ.2,500 కోసం డ్యాన్స్ చేసిన బ్యూటీ



కోలీవుడ్ ఇండస్ట్రీ తండ్రి స్టార్ హీరో.. ఇప్పటివరకు అనేక చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తండ్రి బాటలోనే సినీప్రయాణం స్టార్ట్ చేసింది కూతురు. కథానాయికగా సినీరంగంలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఆ తర్వాత ఊహించని విధంగా పవల్ ఫుల్ విలన్‌గా మారి సత్తా చాటుతుంది. ప్రస్తుతం కోట్లాకు యజమానిగా మారిన ఆమె.. ఒకప్పుడు రూ. 2500 కోసం రోడ్డుపై డ్యాన్స్ చేసింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తమిళ్ స్టార్ బ్యూటీ వరలక్ష్మీ శరత్ కుమార్. స్టార్ హీరో శరత్ కుమార్ కూతురే ఆమె. తండ్రి సపోర్ట్ లేకుండానే సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. నయనతార భర్త విఘ్నేశ్ దర్శకత్వం వహించిన పోడా పోడి సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది వరలక్ష్మి శరత్ కుమార్. ఆ తర్వాత తమిళంలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. నటిగా ప్రశంసలు అందుకున్నప్పటికీ ఆఫర్స్ మాత్రం రాలేదు. దీంతో కొన్నాళ్లు సైలెంట్ అయిన ఆమె.. తర్వాత విలన్ పాత్రతో రీఎంట్రీ ఇచ్చింది. తెలుగు,తమిళం, మలయాళం, కన్నడ భాషలలో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది. డేరింగ్ నటిగా పేరు సంపాదించుకుంది.

# ప్రేమ వ్యాపారంగా మారితే.. విడిపోవడమే బెటర్: తమన్నా

పెళ్లి కాకముందే బెస్ట్ కపుల్స్ అనిపించుకున్నారు తమన్నా, విజయ్‌వర్మ. అయితే.. ఇప్పుడు హటాత్తుగా ఇద్దరూ విడిపోయారనే వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే.. ఈ విషయాన్ని వారు మాత్రం ధృవీకరించలేదు. అయితే.. ఇటీవలే ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ తమన్నా మాట్లాడిన మాటలు.. వారి బ్రేకప్‌కు బలాన్నిస్తున్నాయి. ప్రేమలో స్వేచ్ఛ ఉండాలి. కట్టడి ఉండకూడదు. ప్రేమలో ఎమోషన్స్ ఉండాలి. అంచనాలు ఉండకూడదు. అలా వుంటే అది ప్రేమకాదు. వ్యాపారం అవుతుంది. ఎప్పుడైతే ప్రేమ వ్యాపారంలా మారుతుందో.. అప్పుడు కలిసి ఉండటం కంటే విడిపోవడం బెటర్.' అంటూ స్పందించింది తమన్నా. ఆమె మాటలు విన్న వారంతా బ్రేకప్ విషయంపై ఓ అభిప్రాయానికి వచ్చేస్తున్నారు.



# సినిమాలో అవకాశాలు చాలా తగ్గాయి

## యాడ్స్‌తోనే సంపాదిస్తున్నా: ప్రకాష్‌వారియర్

నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. షార్ట్ ఫిల్మ్ ద్వారా ఫేమస్ అయ్యింది.తర్వాత సినీరంగంలోకి నటిగా ఎంట్రీ ఇచ్చింది. కథానాయికగా ఆమె నటించిన ఫస్ట్ మూవీ సంచలన విజయం సాధించింది. ముఖ్యంగా అందులో ఆమె కనిపించిన సీన్స్ సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో దూసుకుపోయాయి. కట్ చేస్తే.. స్టార్ హీరోయిన్‌గా క్రేజ్ సొంతం చేసుకుంది. కానీ అం దం, అభినయం కట్టిపడేసిన ఈ బ్యూటీకి అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో నెమ్మదిగా అవకాశాలు తగ్గిపోయాయి. కానీ సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆ బ్యూటీ మాట్లాడుతూ.. తనకు ఎవరూ అవకాశాలు ఇవ్వడం లేదని.. కానీ తాను మాత్రం సోషల్ మీడియా పేజీల ద్వారా ఆదాయం సంపాదిస్తున్నానని తెలిపింది హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒకే ఒక్క సినిమాతో మలయాళీ ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న నటి ప్రియా ప్రకాష్ వారియర్. ఒమర్ లులు దర్శకత్వం వహించిన ఒరు అదార్ లవ్ చిత్రంలోని ఒక పాటలో కన్నుగీటుతూ కనిపించి ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. ఆ తర్వాత నెట్టింట తెగ ట్రెండ్ అయ్యింది. అలాగే మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుంది. ఒక్క రోజులోనే లక్షలాది మంది ఆ నటిని ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటనలు, ప్రమోషన్ ద్వారా దృష్టిని ఆకర్షించింది. దీనివల్ల స్టార్‌కు మంచి ఆదాయం వచ్చింది. ఈ విషయాన్ని ఆ స్టార్ స్వయంగా బహిరంగంగా చెప్పడంతో ఇప్పుడు అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

